# మాల్వా



మూలం : "మాగ్జింగోర్కీ" ★ అనువాదం : "దర్భా రాంషా"

సముద్రం—కిలకిలా నవ్వుతోంది సముద్రం.

మందంగా ఉన్మదంగా ఉన్న మారుతాలు సంచలింప జేస్తూంటే గజగజా వణికిపోతోంది సముద్రం. చిన్ని చిన్ని కెరటాలతో నిండి సూర్యకాంతిలో ధగ ధగా మెరిసిపోతూ నీలాకాశాన్ని గాంచి చిన్నగా నవ్వుతోంది సముద్రం. తరంగాలు ఉరకలు వేస్తూ తటాంచలాలని ఆక్రమించుకొంటూ కన్నులకు మిరుమిట్లు గొల్పుతున్నాయి. ఒక దాని వెనక ఒకటిగా పరుగెడుతున్నాయి తరంగాలు. వాటి హోరుహోరు మనే నాదంతో సముద్రాకాశాల మధ్యప్రదేశం యావత్తూ హోరు మని మార్మ్రోగి పోతోంది. ఇటు మెరుస్తూన్న తరంగాలూ, అటు వేలాది తరంగాలలో ప్రతిబింబించే సూర్యకిరణాలూ సంపూర్ణ ఆనందోత్సాహాలతో ప్రవాహ గమనంలో మేళవిస్తూన్నాయి. సూర్యుడు కన్నులపండువుగా ఉన్నాడు; ఉజ్వలిస్తున్నాడు కనుక సముద్రం కూడా ఎంతో బావుంది; సూర్యుని సంతోష కిరణాలను ప్రతిబింబిస్తోంది కనుక.

# అభిసారిక

ఉప్పొంగిన సముద్రపు నున్నని రొమ్ముమీద గాలి ఆశగా ఆప్యాయంగా తట్టుతోంది. తన కవోష్ణకిరణాలతో సూర్యుడు దానిని వెచ్చజేస్తున్నాడు. సూర్యుని మృదుకిరణాల స్పర్శచే మైకంతో నిట్టూరుస్తున్న సముద్రం చెమరుస్తూ ఉప్పని పరిమళాలతో తన పరిసరాలను నింపివేస్తోంది. కత్తీబంగారం లాంటి ఇసుక తిన్నెలమీద విరుచుకు పడుతున్న ఆకుపచ్చని కెరటాలన్నీ తెల్లనినురుగుతో దాన్ని నింపివేస్తున్నాయి. ఆ నురుగుకూడా వేడిఇసుకమీద కరిగి జాలిగా నిట్టూరుస్తూ దానిని తడిపి వేస్తోంది.

అవతలి గట్టున సన్నగా పొడుగ్గా ఉన్న కొండకొమ్మొకటి సముద్రంలోకి చొచ్చుకొని, ఒడ్డునుంచి జారిపడ్డ దీపస్తంభంలా ఉంది. దాని శిఖరం మాత్రం సముద్రగర్భంలో రిక్కించి చూస్తోంది. చుట్టూ ముసురుకొన్న చీకటిపొగ మంచుల్లో దాని మూలం విలీనమై పోయిందికాబోలు!

గాలిచలిస్తే, ఆకుకదిలితే చాలు : ఒక దుర్భరమైన వాసన వచ్చి నాశికా రంధ్రాల జొచ్చుకొంటుంది. ఇంత అందమైనస్థలంలో ఇంత ఆనందకరమైన ప్రదేశంలో, ఇంత చక్కని నీలాకాశం క్రింద, ఇంతపరిశుద్ధమైన మహా సముద్రాంచలాలలో ఎందుకో ఈ దుర్వాసన !

గట్టుయావత్తూ చేపల పొలుసుతో నిండి పోయింది. ఒక పక్క దండెం గెడ మీంచి వ్రేలాడుతున్న చేపలవల ఇసుకపై పాలెగూడు నీడల్ని వెదజల్లుతోంది. ఎన్నో ఓడలూ, చిన్న చిన్న పడవలూ వరసలో పడున్నాయి. తరంగాలు ఒడ్డులు రాసుకొంటూ వాటిని కదిలిస్తున్నాయి. పడవ కొంకీలు, తెడ్లు, బుంగలు, పీపాలు అంతటా చిందర వందరగా పడున్నాయి. వాటి మధ్య రెల్లుగడ్డితో చేసిన ఒకే ఒక్క పూరిగుడిసె ఉంది. దాని ముందుగుమ్మంలో రెండు బొచ్చు జోళ్లు వెల్లకిలా పడున్నాయి. ఆ గత్తర మీద ఒక పొడుగాటి కూపకమూ, దానిపై గాలిలో తట తటలాడే ఎర్రని గుడ్డపీలికా ఉన్నాయి.

ఒక పడవ ప్రక్కనీడలో పడుకున్నాడు వాసిలీ. ఆపల్లెపట్టుకు కాపలా కాసేపని వాసిలీది. గెడ్డాన్ని అరచేతుల్లో ఆనుకొని, పొట్టపై పడుకొని అనంత మహాసముద్రంలోకి సాలోచనగా చూస్తున్నాడు వాసిలీ. ఒంటరిగా దిగులుగా ఈ దీవిలో ఉన్న తనకూ, తన కెదురుగా సముద్రాని కవతలి అంచున కొండ ముక్కు కొనకొని ఉన్న ఆ అఖండ ప్రదేశానికీ ఏదో అవినాభావ సంబంధం అతని ఆలోచనల్లో ద్యోతకమవుతోంది. అటు-ఆసముద్రాకాశాలు పరస్పరం లీనమయ్యే చోట, చూపుమేర దూరంలో ఒక నల్లని చుక్క కనిపిస్తోంది. వాసిలీ చూపుయావత్తూ దానిమీదనే నిమగ్నమయింది. అది సమీపిస్తున్న కొద్దీ క్రమక్రమేణా పెరిగి పెద్దది కావటం వాసిలీకి పట్టరాని సంతోషాన్ని కలిగిస్తోంది. నీటిలో మెరు

స్తున్న సూర్యకిరణాల కాంతులకు జిగేలుమనే కళ్లను నులుముకొంటూ వాసిలీ సంతృప్తితో నవ్వాడు—'ఇదిగో! మాల్వా వస్తోంది!'

ఆమె వస్తుంది; నవ్వుతుంది; తనలో ఎంత నిద్రపోతున్న మోహాన్నైనా రెచ్చగొట్టేటట్టు తన రొమ్ముల్ని అల్లల్లాడిస్తుంది. తన మెత్తని నున్నని చేతులతో అతనిని తనివి తీరా కావలించుకొంటుంది. అతని ఆశల్ని రెచ్చగొడుతుంది. దిక్కులు ప్రతిధ్వనించేలా ముద్దు పెట్టుకొంటుంది.

ఆదేశంలో జరుగుతూన్న వింతల్నీ విశేషాల్నీ పూసగ్రుచ్చినట్లు చెపుతుంది. ఈ విధంగా ఆ ఇద్దరూ పిచ్చాపాటీ చెప్పుకొంటూ అద్భుతమైన 'చౌడర్' వండుకొంటారు; చక్కని 'వోడ్కా' త్రాగుతారు; ఇసుక తిన్నెలమీద ఆడుకొంటూ అలా అలా కాలాన్ని గడిపి, సాయంత్రం నీడలు పడగానే ఇంత ఏదో తిని, ఇంత ఏదో త్రాగి అలసి సొలసి నిద్రపోతారు. ప్రతి ఆదివారంనాడూ ఇంకా ఇతర సెలవ రోజుల్లోనూ ఇదే విధంగా తమకాలాన్ని వెళ్లబుచ్చుకొంటారు. తెల్లవారుఝామున నిద్రపోతున్న సముద్రాన్ని దాటించి అతగాడామెను అవతలి గట్టుకు చేరుస్తూంటాడు, ప్రతిసారీ ఇంచుమించు ఇంతే. తూర్పు ఆకాశం జేగురు కాంతుల్ని చిమ్ముతూ, తన కందిన పొత్తికడుపు సూర్యుణ్ణి కంటూంటే ఆ ఎర్రని మొద్దని చూస్తూ, కిలకిలా నవ్వుకొంటూ, ముంజేతి వ్రేళ్లతో నీళ్లని చేదుకొంటూ, సముద్రాన్ని మేల్కొల్పుతూ వెళ్లటం వాళ్లకి పరిపాటి. ఒక్కొక్కప్పుడు ఎర్రని కనుగొనలతో, రేగినజుట్టుతో నలిగి పోయిన బట్టలతో, అంత చురుకైన మాల్వా మందంగా కూర్చుని, అర్ధనిమీలిత నేత్రాలతో జోగుతూంటే, తాను తెడ్డువేస్తూ ఆమెకేసి వాసిలీ అలానే రెప్పలార్పక చూస్తూంటాడు. ఉత్తప్పుడు, అట్లాంటి సమయాల్లో మాల్వా ఎంత చిలిపిగా ఉంటుందని! ఎంత వలపుల్ని గుమ్మరిస్తుందని! అవునా? ఒక్కొక్కప్పుడు మళ్లీ పెంపుడు పిల్లిలా ఔతుంది. బహుశా నేవారం మించి ఏరువలోకి జారి ముడుచుకొని నిద్రపోతుందో ఏమో—చాలాసార్లు అల్లానే చేసేది.

ఆవేళ నీటి కాకులన్నీ వడదెబ్బతిన్నాయి; వాటిలో కొన్ని ఇసుక గుట్టల మీద వరుసగా కూర్చొని, రెక్కలార్చి, ముక్కులప్పళించి చూస్తున్నాయి. మరి కొన్ని బద్ధకంగా కెరటాలమీద ఊగుతూ తమ దొంగదోపిడీని మరచిపోయి మౌన ముద్రవహించాయి.

వాసిలీ గ్రహించాడు: ఈసారి ఎందుకో మాల్వా ఒంటరిగా రావటం లేదని: మరెవరో ఆమెతో కూడా వస్తున్నారు. మాల్వాకు దగ్గరగానే అతనుకూడా కూర్చున్నాడు. ఆమెని సిరియోర్సూ గాని మళ్లీతగులుకొన్నాడా ఏం? ఇసుక మీద వాసిలీ బరువుగా ఒత్తిగిల్లాడు; కూర్చున్నాడు; ముంజేతివ్రేళ్లని చిప్పలుగా కూర్చి

ముఖం మీదనీడల్ని కల్పించుకొంటూ సముద్రంలోకి చాలాఅదుర్దాగా చూశాడు. ఆపడవలో ఆమెతో కూడా ఉన్నాడెవరా అనేసందేహమే అతగాణ్ణి గాఢంగా పీడిస్తోంది. ఎవరై ఉంటాడో కనిపెట్టాలని అతను నానాఅవస్థా పడుతున్నాడు.

మాల్వా వెనక్కితిరిగి వెనకమూకు నీదకూర్చొని చుక్కాని పడుతోంది. తెడ్డువేస్తూన్న ఆసామీ మాత్రం సిరియోఝా కాదు; అంత వరకూ స్పష్టమే. తెడ్డు వేయటం అతని సొమ్ముకాదు. సిరియోఝాయే ఆమెతో వస్తూన్నట్లయితే మాల్వా అవరాకోలపడుతూ కూర్చోదు.

"అహూాయ్......!" వాసిలీకి విసుగెత్తి గట్టిగా ఒక బొబ్బపెట్టాడు.

ఆబొబ్బకి తృళ్లిపడ్డ కాకులన్నీ ఒక్కసారిగా ఒక్కఅడుగెత్తు ఎగిరి మళ్లీ నేలవ్రాలాయి.

"అహూా......య్!" మాల్వా కంచులాంటికంఠం దిగంతాల ప్రతిధ్వనించింది.

"ఉహూాయ్! వాడెవడేయ్!" పెద్ద నవ్వు జవాబుచెప్పింది.

"వెధవలంజ!" వాసిలీ గొణుక్కున్నాడు. చీదరగా తుబుక్కున ఉమ్మేశాడు.

అతని మనస్సులో ఆరాటం ఎక్కువైంది. మాల్వాతో దర్జాగా ఆ పడవలో కూర్చున్న ఆ ఆసామీ ఎవరో తెలుసుకోవాలని వాసిలీ ఊరికేతహతహలాడిపోతున్నాడు. ఇంత పొగాకుతీసి చుట్టచుడుతూ ఆ తెడ్డువేసే ఆసామీవీపునీ మెడనీ పరిశీలనగా చూస్తున్నాడు. తెడ్డుతగిలినప్పుడల్లా ఛెళ్లుమని నీళ్లుతృళ్లిపడటం చూస్తున్నకొద్దీ, అతని కాళ్లక్రింది ఇసుక కరిగిపోతున్నట్టనిపించింది.

పడవ దగ్గిరైనకొద్దీ మాల్వా ముఖవర్చస్సు మరింత స్పష్టంగా గోచరిస్తోంది. అదొక వికారంగా విచిత్రంగా నవ్వుతోంది మాల్వా. ఆమె పెదవులమీద తనకు ఎంతో అపరిచతమైన నవ్వుకనిపించగానే వాసిలీ మండిపడుతూ "వాడెవడు?" అంటూ గుర్రుగాచూశాడు.

"ఆరే! అగవోయ్ చూద్దువుగాని!" మాల్వా మరింత పెద్దగానవ్వి ఇంకా గట్టిగాఅంది.

తెడ్డువేస్తూన్న ఆసామీకూడా వెనక్కితిరిగి వాసిలీని చూస్తూనే అమాయకంగా నవ్వాడు.

వాసిలీకి ఒళ్లుఉడికిపోయింది. ఆకొత్తఆసామీ ఎవడై ఉంటాడో కనిపెట్టటం అతనివల్ల కావటంలేదు. అయినా అతగాణ్ని చూస్తూంటే ఎక్కడో ఆముఖాన్ని

తానిదివరకే ఎరుగున్నట్టుంది. కాని, సరిగా గుర్తుకురావటంలేదు. అతగాణ్ని ఆనవాలు పట్టాలని వాసిలి మహాగింజుకొంటున్నాడు. ఎంత తన్నుకొన్నా లాభం లేకపోతోంది.

“ఒకపట్టు పట్టెన్సి!” మాల్వా ఆజ్ఞాపించింది.

కెరటాల ఉధృతం పడవను ఒడ్డుమీద సగంమేరకు తోసుకుపోయింది. పోటెత్తిన కెరటం పాటులోపడేసరికి పడవ ఇసుకలో దించుకుపోయి ఒక పక్కకి ఒరిగిపోయింది. నడుంవిరిగిన కెరటం సిగ్గుపడి పక్కపక్కగా జారుకొంది! ఇంతవరకూ తెడ్డువేసిన ఆసామీ చటుక్కున పడవలోంచిమూకి “అయ్యో’. అన్నాడు.

“యాకోవా!” వాసిలీ విస్తుపోయాడు; గొంతుక భయసంభ్రమాలతో రుద్ధమైపోయింది. ఎంత ఆశ్చర్యపడ్డాడో! ఎంత సంతోషించాడో!

కొడుకును తనివితీరా ముమ్మారు కావలించుకొని ముద్దుపెట్టుకొన్నాడు వాసిలీ.

“...అట్లాచూశాను చూశానయ్యా...గుండెల్లో ముల్లుదిగినట్లనిపించింది. ఏమిటా అనుకున్నాను...తీరావోసి నువ్వు! ఎవరనుకొంటాను చెప్పు? మొదట్లో సిరియోర్ఘూయేమో అనుకున్నాను. కానీ కాదని తెలిసిపోయింది. తీరాచూస్తే నువ్వు!”

ఒకచేత్తో తనగెడ్డాన్ని నిమురుకొంటూ, ఇంకోచేత్తో అభినయంచేస్తూ వాసిలీ తన మనోగత భావాల్ని విమర్శించాడు. ఇట్లామాట్లాడుతూనే ఉన్నాడు కానీ, అలా మాల్వాకళ్లల్లోకి ఒక్కసారన్నా చూడాలని మథనపడుతున్నాడు; అయితే తనకొడుకు, తన నవ్వుతూన్న కళ్లని తనమీదనే మగ్నం చేయుటంవల్ల, వాటిఉజ్వల కాంతులన్నీ అతగాణ్ని మరింత భయవిహ్వాలుణ్ని చేశాయి.

ఈ కుర్రాడు—బాగా కండలు తిరిగిన శరీరమూ, విశాలమైన వెనుపట్టీ, ఆజానుబాహు విగ్రహం అయిన ఈ కుర్రాడు - తనకు తనంత కొడుకయ్యాడు గదా అనే తృప్తీ, ఒకవిధమైన అహంభావమూ అతనిలో కలిగాయి-గాని, తీరా తన ప్రియురాలు కూడా అక్కడే ఉన్నదన్న భయంతో చెదిరి పొయ్యాయి.

యాకోవ్‌కు ఒక అడుగుదూరంలో నించున్నాడు వాసిలీ. ప్రశ్నమీద ప్రశ్నగా గొప్పవర్షం కురిపించేశాడు. ఒకప్రశ్నకైనా సమాధానం కోసం అతను వేచలేక పోయాడు. అతని బుర్రలో అన్ని విషయాలూ ఒక్కసారి కలగా పులగమై పొయ్యాయి; మనస్సంతా గందరగోళంగాఉంది. అంగులోనూ మాల్వా కొంచెం కరుకుగా ఇలాఅనే సరికి అతని కాలిక్రింది భూమికృంగిపోయి నట్టే అనిపించింది.

"పరవశంతో ఒళ్లు మరచి పోతున్నటున్నావ్ పాపం! ముందు లోపలికి తీసికెళ్లి అతగాడి కేంగావాలో చూడు!"

వాసిలీ ఆమెకేసి తిరిగాడు: ఒక వెక్కిరింపులాంటి కొంటెతనం ఆమె పెదవులపై చిరునవ్వింది. అట్లా ఆమె నవ్వటం ఇన్నాళ్ల తన అనుభవంలో వాసిలీకి ఇదే మొదటిసారి. ఆమెగుండ్రని నును మెత్తని, కొత్తకాంతులీనే శరీరంలో కూడా ఏదోమార్పు గోచరిస్తోంది వాసిలీకి. మాల్వా మామూలుగానే తన తెల్లని బియ్యపుగింజల్లాంటి మునిపల్లెతో ఖర్బూజా ముక్కల్ని కొరుకుతూ తన చూపుల్ని తండ్రినుంచి కొడుకుమీదికి మళ్లించింది. యాకోవ్ ఒకసారి తండ్రికేసీ, వెంటనే మాల్వా కేసీ ఎందుకో పదేపదే చూడటం ప్రారంభించాడు: చాలా సేపట్నుంచీ యాకోవ్ చూపులు అనుమాన పడుతూనే ఉన్నాయని గ్రహించి వాసిలీ కొంచెం సిగ్గు పడ్డాడు. ఎందుకో తనకవమాన మనిపించింది. ముగ్గురూ మౌనసమాధిలో నిమగ్నమై పోయారు.

ఏదో దెబ్బతిన్నట్టు అకస్మాత్తుగా ఉల్లిపడి: "ఒక్క నిమిషం ఆగు!" అన్నాడు వాసిలీ. "కొంచెం ఎండలోంచి ఇలా బైటకిరా...మంచి నీళ్లు తాగుదువ్ గాని...చాడర్ కాచుకొందామా? యాకోవ్! నీకెట్లాంటి చాడర్ ఇస్తానో చూద్దువు గాని! ఎంత రుచిగా ఉంటుందో! అందాకా మీరిద్దరూ ఇక్కడే కూర్చొని కబుర్లు చెప్పుకొంటూ ఉండండి: ఒక్కచిటికెలో వస్తాను."

గుడిసెముందే ఉన్న కుండతీసుకొని చరచరా నడిచి పోతూ, మరుక్షణంలో చేపల వలదాటి, దాని మట్టిరంగు మడతల్లో లీనమై పొయ్యాడు వాసిలీ.

మాల్వా యాకోవ్‌లు గుడిసెవైపు నడిచారు.

"ఓనా వన్నెచిన్నెలవాడా! నాఅందకాడా! మీ నాన్నదగ్గరికి తీసుకొచ్చాను చూశావూ?" అంది మాల్వా గమ్మత్తుగా. అతని మెరుస్తూన్న గడ్డం కేసీ, అతని కండలు తిరిగిన శరీరం కేసీ ఓరగా చూసింది.

యాకోవ్ కూడా చాలాగమ్మత్తుగా నవ్వాడు. తొందరగా తన ముఖాన్ని ఆమెకేసి తిప్పుతూ యాకోవ్ అన్నాడు. "ఎంతబావుందో ఇక్కడ! ఈ సముద్రం...ఎంతో అందంగా ఉందికదూ?"

"అవును కాని మీ నాన్న కెన్నేళ్లుంటాయి?"

"ఏ భైయేళ్లుంటాయేమో! ఈ పాటికి జుట్టుబాగా నెరిసి పోతుందనుకున్నాను; అక్కడక్కడ నెరిసిందంతే...అయినా ఎంత హుషారుగా కనిపిస్తాడో చూడు!"

"నువ్వు వాసిలీని చూసి ఎంత కాలమయిందేమిటి?"

"అబ్బో, అయిదేళ్లవుతుందేమో! ఆయన ఇల్లు వదిలిపెట్టి పోయినప్పట్నుంచీని."

ఇద్దరూ గుడిసెలో ప్రవేశించారు. లోపలంతా సరుకులతో నిండి ఎంతో ఇరుకుగా ఉంది. నేలమీద చిందర వందరగా పడున్న గోనె సంచులన్నీ నీచు కంపు కొడుతున్నాయి.

వాళ్లు కూర్చున్నారు: వలంటి మ్రానుమీద కూర్చున్నాడు యాకోవ్; మాల్వా గోనెసంచుల గుట్టమీద కూర్చుంది. ఇద్దరికీ మధ్య పెద్ద పీపా ఉంది.

ఒకళ్లకేసి ఇంకొకళ్లు నిశ్చలంగా చూసుకుంటూ పరస్పరం మౌనం వహించారు. అలా కొన్నిక్షణాలు జారిపొయ్యాయి. మాల్వా ఈ మౌనాన్ని భరించలేక పోయింది. గడ్డకట్టిన నిశ్శబ్దాన్ని చీలుస్తూ అంది:

"ఊహూఁ! ఇక్కడే ఏదోపనిలో కుదరాలని ఉందన్నావ్ కదూ?"

"ఏమో దొరుకుతుందో లేదో చెప్పలేంగాని, దొరికితే బావుండిపోను."

"ఆఁ! దొరక్కేంచేస్తుంది?" మాల్వాకి ఎందుకో ఈప్రయత్నం తప్పక ఫలిస్తుందనే ధైర్యంకలిగింది. తనపచ్చని, అర్ధనిమీలిత, నిగూఢనేత్రాల్ని కదలిస్తూ మాల్వా వెంటనే కొంటెగా నవ్వింది.

యాకోవ్ ప్రయత్నపూర్వకంగా ఆమెనుంచి తనకళ్లని మళ్లించి, తన చొక్కా చివళ్లతో ముఖంమీది చెమటను తుడుచుకొన్నాడు.

అకస్మాత్తుగా మాల్వా ఫక్కుమని నవ్వింది.

"పాపం, మీతల్లి... మీతండ్రికి కబురెట్టిందనుకుంటాను! సొదలు వెళ్లబుచ్చుకొంది కాబోలు!" అంది.

యాకోవ్ ఆమెకేసి చురుక్కున చూశాడు; ముఖం చిట్లించి పుల్లవిరిచినట్లన్నాడు:

"అవుననుకో, అయితే నీకేం?"

"అబ్బే, ఊరికేనే!" ఆమె మళ్లీ నవ్వింది.

ఆమె నవ్విన నవ్వు యాకోవ్ హృదయాన్ని గట్టిగా పిండి రాయిమీద బాదినట్టనిపించింది. దానికతను తట్టుకోలేక పోయాడు—తన మనసులో ఆమెపై ఒక విధమైన వైముఖ్యం ఏర్పడి పోయింది. ఈ సారి ఆమెనుంచి తనశరీరాన్నే ప్రక్కకి మళ్లించేసుకొన్నాడు. తనతల్లి తాను వస్తూన్నప్పుడు తనతో ఏమేమి చెప్పిందో జ్ఞాపకం చేసుకో ప్రయత్నిస్తున్నాడు.

తనతల్లి!

ఊరి పొలిమేర దాకా వచ్చి తన్ను సాగనంపింది. గడ్డివాము కానుకొని ఎంతసేపు ఉమ్మలించిందో! కళ్లు తుడుచుకొంటూ, వడివడిగా రెప్పలార్చుతూ చెప్పేది.

“చెప్పుయాషా! ఎంతకాదన్నా తాను తండ్రి కాకపోలేదని చెప్పు...నీతల్లి ఒంటరిగా ఉందని చెప్పు...గత ఐదేళ్లనుంచీ దిగులుగా కాలాన్ని వెళ్లబుచ్చుతోందని చెప్పు!...నీతల్లి ముసిలిదై పోయిందని కూడా చెప్పునాయనా! యాషా! నీతల్లి ఒంటరిగా, దిగులుగా, దిక్కులేకుండా ఉందని చెప్పు! రోజల్లా చెమటోడ్చి పనిచేస్తోందనీ. తనకోసం కళ్లు కాయలుకాచేలా ఎదురుచూస్తోందనీ చెప్పు నాయినా!”

పెల్లుబికి వస్తూన్న దుఃఖాన్ని కనురెప్పల్లో అణుచుకోవాలని ప్రయత్నించి కూడా చేతకాక వెక్కి వెక్కి ఏడ్చింది తల్లి!

అప్పుడామె పడ్డ బాధనీ, ఆవేదననీ, దుఃఖాన్నీ కళ్లారా చూసినా కరగని హృదయం ఇప్పుడెందుకో—ఆ దృశ్యాన్ని తలుచుకున్నంత మాత్రంలోనే కరిగి నీరై ప్రవహిస్తోంది, యాకోవ్‌కు.

తనతల్లి!—ఆ అవ్యక్త శోకమూర్తి—తనకళ్లముందు స్ఫురించగానే, తనకు తెలియకుండానే ఎందుకో గుర్రుగా మాల్వాకేసి చూశాడు.

ఇంతలో వాసిలీ వచ్చాడు.

ఒకచేత్తో చేపనీ, వేరొకచేత్తో కత్తినీ పట్టుకొని, సూటిగా గుడిసెలోకి వస్తూనే “అమ్మయ్య! ఇప్పటికొచ్చాను” అన్నాడు.

అతనికి మొదట్లో కలిగిన భయసంభ్రమాలన్నీ ఇప్పుడు కొంచెం సర్దుకున్నాయి. వాటిని దాచగలిగినంత గంభీర హృదయం అతనిలో ఉందికాబోలు! అయినా అతని కదలికల్లో అతని కెప్పుడూ అలవాటులేని తొట్రుపాటు స్పష్టంగా కనిపిస్తూనేఉంది.

“అలా వెళ్లి, దీపం వెలిగించి తెస్తా. అప్పుడు కాస్త సావకాశంగా కూర్చుని మాటాడుకొందాం. ఏం యాకోవ్?” అన్నాడు వాసిలీ.

"అన్నట్టు నాసంచీ పడవలో మర్చిపోయాను! వెళ్ళి తెచ్చుకోవాలి!"

జాయిగా ఒళ్లు విరుచుకొంటూ గుడిసె విడిచిపెట్టి వెళ్ళి పోయ్యాడు. అతను అలా వెళ్ళాడో లేదో ఇలా వాసిలీ చక్కా వచ్చాడు. మాల్వా కేసి వంగి గొంతుకలో కోపంతో గుర్రుమన్నాడు:

"వాడితో ఎందుకొచ్చావ్ నువ్వు? అడావర్తంటే నే నేమిటి చెప్పాలి?... నువ్వు ఏమౌతావ్ నాకు?"

"నేను వచ్చానంతే. అంతకంటే ఏమిటి?" మాల్వా తెగేసి చెప్పింది.

"ఓసినీ జివ్వడిపోను!...ఎంత సంగనాచి కబుర్లు చెప్తావోచూడు! ఏమిటి చెయ్యను? వాడితో సూటిగా చెప్పేసెయ్యనా?... చెప్పేస్తే ముఖంమీద ఊసిన ట్టుండదా?... నాకు ఇంటిదగ్గర ఒక పెళ్ళామనేది ఉందని తెలుసా నీకు?— వాడితల్లి!" ఒక్కసారి దీర్ఘంగా నిట్టూర్చాడు. "నీకీమాత్రం తెలీక పోతే ఎలా?"

"సరే. అయితే నన్నేం చెయ్యమంటావో చెప్పు?...నిజానికి నాకు ఎవ రన్నా భయంలేదు! నీకొడుకన్నా - చివరకు నువ్వన్నాసరే. అతనికి గాని నీకు గాని నే నెందుకు భయపడాలో నాకు తెలియటంలేదు" తన కళ్లని జుగుప్సగా బిగించి "ఏదో నేరంచేసినట్టు గజగజా వణికిపోయ్యావ్; నాకు మహానవ్వొచ్చిం దిలే; చచ్చా ఆపుకోలేక!" మాల్వా కొంచెం కరుకుగానే ఈసడించింది.

"నీకు నవ్వుతాలుగానే ఉండొచ్చు. పిల్లికి చెలగాటమూ ఎలక్కి ప్రాణ సంకటమూఅని... ఇప్పుడు నాగతేంగాను?"

"ఆవిషయం ముందుగానే ఆలోచించుకోలేక పోయ్యావ్? అదినాతప్పా?"

"నాకుమాత్రమేం తెల్సును? చడీచప్పుడూ లేకుండా ఈసముద్రం ఆకుర్ర కుంకని నాముందుకు విసిరేస్తుందని నేను మాత్రం కలగన్నానా?"

కాళ్లక్రింద నలిగి గరగరలాడుతున్న ఇసుక యాకోవ్ వస్తున్నాడని చెప్తోంది. తక్షణం వాళ్ళసంభాషణ త్రుంచి [illegible] తెగిపోయింది.

యాకోవ్, చేతిలోమూటతో లోపలికి ప్రవేశించాడు; చిరబుర లాడు

"ఆఁ! యేంలేదులే ఇలావస్తున్నానని ఇదివరకే నీకుత్తరం రాయించాంగా!"

"ఎప్పుడు ?... నాకందలేదే?"

"అలానా ? మేం రాయించాం మరి!"

"అయితే ఏమయిందంటావ్?" ఎంతో నిరుత్సాహాన్ని కంఠంలో పలికిస్తూ అన్నాడు వాసిలీ. "ఎంతపనిజరిగింది!...నువ్వేమనుకుంటావ్ ? ...అదేమిటో ఉత్తరమో ఉత్తరమో అనిచూచుంటే ఈ ఉత్తరాలు ఎందుకు అందకుండా పోతయ్యా!" వాసిలీ ఆశ్చర్యపోయాడు.

"అయితే ఇంటిదగ్గరేంజరిగిందో నీకు తెలీదన్నమాటే!" యాకోవ్ విస్తుపోయాడు.

"నాకెలా తెలుస్తుంది చెప్పు? నువ్వు రాసిన ఉత్తరమే అందలేదాయె!"

యాకోవ్ చెప్పటం ప్రారంభించాడు:

వాళ్ల గుర్రం ఒకటి చచ్చిపోయింది; రెండుమూడు నెలలన్నా గడవకుండానే గింజలన్నీ నిండుకొన్నాయి; చివరకి కూలిపనన్నా దొరికిందికాదు; దూళ్లకి గడ్డి లేకుండా ఎగిరి చక్కాపోయింది; పశువుల డొక్కా మాడి చావుబతుకుల మీదున్నాయి; ఎలాగో మరో రెండునెలలు గడుపుకొచ్చారు. ఊడ్పులు కాగానే ఒకసారి తండ్రి దగ్గరికెళ్లి వస్తే బావుంటుందని తల్లి యాకోవ్‌కి సలహా చెప్పింది. కోతలదాకా తండ్రిదగ్గర కాలక్షేపం చేస్తే ఏవో నాలుగురాళ్లు సంపాదించలేక పోతాడా అని ఆమె నమ్మకం. ఈ నిర్ణయాన్ని తెలియ బరుస్తూ వాళ్లు వాసిలీకో ఉత్తరం వ్రాయించారు. తరువాత మూడుమేకల్ని సంతకి తోలి నాలుగు గింజల్నీ రెండు బళ్లగడ్డినీ కొనుక్కొన్నారు. తరువాత - సరే - అనుకున్నట్టుగానే తానిక్కడికి చక్కా వచ్చాడు.

"ఓహో! అల్లానా?" అన్నాడు వాసిలీ. "ఏరా! నేను డబ్బేమీ ఇంటికి పంపటం లేదట్రా? నేను పంపిందంతా ఏంజేస్తున్నార్రా?"

"ఎంత పంపించావేంటి? కొంతేగదా! ఇల్లుమరామత్తులూ గట్రాచేయిం——! [illegible]కి పెళ్ళిజేశామా! అది ఎంతఖర్చో చూడు!... తరవాత నాగలొకటి

నిజంగా వాసిలీ దీర్ఘాలోచనలో పడ్డాడు. యాకోవ్ వెళ్ళబోసిన తన గృహ పరిస్థితులేమీ అతని హృదయాన్ని కదపలేక పొయ్యాయి. పైగా యాకోవ్ మీదా, అతని తల్లిమీదా విపరీతమైన ద్వేషభావాన్ని రెచ్చగొట్టాయి. గతించిన ఐదు సంవత్సరాలల్లోనూ వాళ్ళముఖాన్ని తానెంత డబ్బు పోశాడనీ! అయినా తనకున్న నాలుగు చెక్కల వ్యవసాయాన్నీ గంగపాలు చేశారు! మాల్వా ఆ సమయానికేగాని అక్కడ లేకపోయినట్లయితే తన హృదయంలోని దావాగ్నిచ్ఛటల్ని కొంతవఱకన్నా వాసిలీ అక్కడ వెళ్ళగక్కి ఉండేవాడు. వెధవ! యాకోవ్‌కి తన అనుమతి అఖ్ఖర్లేకుండానే ఇల్లువదలివచ్చే జ్ఞానం ఉంది? ఉన్న చెక్కలు రెండూ దిబ్బచేసుకోకుండా కాపాడుకొనే జ్ఞానం లేదు! పోతులా ఉన్నాడు మళ్ళీ!

నిజమే, వాసిలీ సరిగ్గా అయిదు సంవత్సరాలపాటు నిశ్చింతగా, స్వేచ్ఛగా ఇక్కడ గడిపివేశాడు. ఆ కాలంలో ఈ వ్యవసాయం సంగతే అతనికి జ్ఞాపకం లేదని చెప్పాలి. యాకోవ్ రాకతోనే ఆ వ్యవసాయమూ, అది చెడిపోవటంతో తనపైపడ్డ బాధ్యతా అన్నీ ఒక్కసారి గుర్తుకొచ్చాయి. దానితో తన కష్టార్జితమైన నాలుగు చెక్కలూ తాడిలోతు దించుకుపోయినట్లనిపించింది. తనకు నిరర్థకమైన ఈ గోతిలోనే, తాను గత అయిదు సంవత్సరాలనుంచీ కష్టపడి చెమటోడ్చి ఆర్జించింది యావత్తూ పారబోసినట్లనిపించింది. గరిటతో చౌడర్‌ను మరొకసారి కలియబెట్టి దీర్ఘంగా నిట్టూర్చాడు.

సూర్యుడు ఉజ్వలంగా ప్రకాశిస్తున్నాడు. ఆ కాంతిలోని పచ్చనిజ్వాలలన్నీ పల్చగా పాలిపోయినట్లు కనిపిస్తున్నాయి. పల్చని పొగజిమ్మే నీలిచుట్టలు నిప్పునుంచి సముద్రంలోకి పోతున్నాయి; ఒడ్డున విరుగుతూన్న అలలలో లీనమైపోతున్నాయి. పొగకేసి సాలోచనగా చూస్తూ వాసిలీ అనుకొన్నాడు: తన జీవితంలో ఈనాటినుంచీ తన భవిష్యత్తు దుర్దినాలవైపే పయనిస్తుందని. ఆ ఆలోచనే అతనికి బాధనిపించింది. ఇకనుంచి ఇంతవరకూ తనకున్న స్వేచ్ఛలో సగమన్నా తనకు లభ్యం కాకపోవచ్చు; అందుకు సందేహంలేదు; అసలు విషయం యాకోవ్ సులువుగా గ్రహించిఉంటాడు.

మాల్వా గుడిసెలో కూర్చుంది; అస్తమానూ నవ్వే ఆమెకళ్ళు ఆ కుర్రకుం

యాకోవ్ జవాబు చెప్పలేదు.

"ఏవోఁ...జవాబివ్వవోఁ?...నాకంటేకూడా అందంగా ఉంటుందా?" చిన్నగా నవ్వింది.

యాకోవ్ తనకు తెలీకుండానే కళ్ళుపైకెత్తి చూశాడు. ఆమె అందాన్ని జాగ్రత్తగా పరిశీలించాడు. మాల్వా నల్లగా ఉంటుంది; బూరె బుగ్గలూ, నవనవలాడే ఒళ్లూ-చేవదేరినట్టుంది! తడిసిన పెదవులు వణుకుతున్నాయి; కవ్విస్తూన్నట్టు నవ్వుతున్నాయి కూడా. ఆమె గుండ్రని భుజాల్నీ, ఉన్నతంగా ఉన్నా ఓడిపోతున్నట్టున్న ఆమె నున్నని రొమ్ముల్నీ ఆమె బట్టలు స్పష్టం చేస్తున్నాయి. ఎంత అందమైనమనిషో! కాని, ఆమెకళ్ళు! అర్ధనిమీలితంగా, పచ్చగా, నవ్వుతూ, వెక్కిరిస్తూన్నట్టుండటం యాకోవ్‌కి నచ్చలేదు. ఒక్కసారి నిట్టూర్చాడు. కొంచెం కఠినంగానే ఆమె ప్రశ్నకు జవాబియ్యాలనుకున్నాడు; కాని, కంఠం మాత్రం ప్రాధేయకంగానే జవాబు చెప్పింది: "ఎందుకని?"

"ఇంకేమనాలి?" ఆమె మళ్లీ నవ్వింది.

"నవ్వుతున్నావే?"

"నిన్ను జూసి!"

"ఏం?...ఎందుకు?...నేను నీకేంజేశాను?" చూపుల్ని నేలవాల్చి కొంచెం కటువుగానే అనాలని ప్రయత్నించాడు. ఆమె సమాధానం చెప్పలేదు.

ఆమెకూ తనతండ్రికీ ఉన్న సంబంధాలేమిటో యాకోవ్ సులువుగా గ్రహించాడు. అదే అతన్ని ఆమెతో మనస్ఫూర్తిగా మాట్లాడనిచ్చిందికాదు. అతని ఊహ అతనికేవిధమైన ఆశ్చర్యాన్నీ కలిగించలేదు. ఉన్నఊళ్ళు విడిచిపెట్టి కడుపుకోసం దూరదూరాలకి పోయేవాళ్ళంతా అక్కడ "జల్సా"గానే జీవితాన్ని వెళ్ళబుచ్చుతారని యాకోవ్ చాలా నోళ్ళవిన్నాడు. అందులోనూ తన తండ్రిలాంటి 'వదులుమనిషి' ఆడదాని సహచర్యంలేకుండా అయిదేళ్ళపాటు మడిగట్టుకు కూర్చోడం దుస్సాధ్యమని అతనికి సులువుగానే అర్థమయింది. ఇంతకీ మాల్వాలాంటి వ్యక్తి ఆ స్థానంలో ఉండటం అతనికెంతో ఇబ్బందిగాతోచింది.

"చాడర్ ఉడికి పోయింది రండెన్నీ!" వాసిలీ లోపలికి ప్రవేశిస్తూనే అన్నాడు. మాల్వాని కంచాలు తెమ్మన్నాడు. యాకోవ్ తండ్రికేసి నిదానంగా చూసి ఇలా అనుకొన్నాడు.

"ఈమె ఇక్కడికి తరుచుగానే వస్తుండాలి. లేకపోతే కంచాలు సైతం ఎక్కడున్నాయో దానికెట్లా తెలుస్తుంది?"

గమ్మత్తుగా నవ్వుతూ కొడుకు తండ్రిముఖంలోకి చూశాడు. ఆ నవ్వు వాసిలీకి కొంత మనోధైర్యాన్ని చిక్కించింది:

"బలే తుర్రదిలే!...కదూ? - ఏం?" అన్నాడు వాసిలీ.

"ఏమో - కావచ్చు." యాకోవ్ రెప్పలార్చి అదోలా ముఖం పెట్టాడు.

"మగాడు ఒంటిగా ఎన్నని చేసుకోగలుగుతాడు చెప్పు? మొదట్లో కొంచెం ఓపికపట్టాను. తరువాత భరించటం మరీ కష్టమైపోయింది...అలవాటయిపోయింది గదా! పెళ్ళైనవాణ్ణి చూడు!—అది కాకుండా బట్టలూ గట్రా కాస్త జాడించి పెడుతుంది. ఊరకే కూచోదు. ఈ పనీ ఆపనీ ఏదో చేస్తూనే ఉంటుంది...ఓరబ్బీ, చావును తప్పించుకోవటం ఎంత కష్టమో ఆడదాని అవసరాన్నుంచికూడా అంతేననుకో" ఏదో క్షమాపణగా చెప్పబోయి గొంతుకలో ఉద్రేకం అడ్డం పడగా చెప్పలేక ఆగి పోయాడు. అతని కంఠంలో ఏదో భయం ఇంకా అస్పష్టంగా మ్రోగుతూనే ఉంది.

"దానికేంలే. అది నీఇష్టం. మధ్య నాకేమిటి?" అన్నాడు యాకోవ్. అన్నాడేగాని మనస్సులో మళ్ళీ అనుకున్నాడు: "ఇంత పోకెల్లా ఆడది బట్టలుతికేసి ఉత్తినే వెళ్ళిపోతోందట! ఇంకెవడికన్నా చెప్పు నీవేషాలన్నీ!" అని.

"అదీగాక, ఇప్పటికే నాకు నలభై ఏళ్ళొచ్చాయి...దీనికి చిల్లిగవ్వ కూడా ఖర్చు చెయ్యక్కర్లేదు. ఎంతన్నా పెళ్ళాందారి కాదుగదా!"

"ఆమాట నిజమే." అన్నాడు యాకోవ్. వెంటనే మనస్సులో అనుకు

[illegible]

డల్ని అల్లలాడిస్తూ, గబగబా పెదవుల్ని కదలిస్తూ యాకోవ్ తింటూంటే చూస్తూన్న మాల్వా ముఖం చిరునవ్వుతో కలకలలాడి పోయింది. వాసిలీ చాలా కొద్దిగాతిన్నాడు. అతని ధ్యాసంతా భోజనంమీదే లగ్నమైపోయినట్టు నటించాలని నానాఅవస్థా పడ్డాడు వాసిలీ. కానీ అది అతనివల్ల కాకపోయింది. అలా ఎందుకు చేశాడంటే—తన కొడుకుగానీ, మాల్వాగానీ తన హృదయంలోని ఆందోళనని గుర్తించకూడదనీ, వాళ్ళు తన ఆలోచనల్ని భంగపరచకూడదనీ, ఈలోగా తానొక కొత్తదారి కనిపెట్టాలనీ తపనపడుతున్నాడు.

కెరటాల మృదు మధురమైన సంగీతం పదేపదే సముద్రపు కాకుల కఠోర శబ్దాలచే భంగం పడుతోంది. వేడిమి తన ఒత్తిడిని కొంతవరకూ చల్లార్చుకొంది. సముద్ర పరీమళాన్ని కడుపుతూన్న హిమవాత ప్రపూరాలు మళ్ళీ గుడిసెలోకి వీస్తున్నాయి.

చాడర్ తిని వోడ్కా త్రాగేక యాకోవ్ కళ్ళు బరువెక్కిపోయాయి. అతని పెదవులమీద ఒక శూన్యమైన నవ్వు ఆరోహించింది; అవులిస్తున్నాడు. ఉచ్ఛ్వాసంలో ఒక సన్నని గురకలాంటి శబ్దం మొలకెత్తింది. మాల్వా కేసి అదోలా చూశాడు; ఆచూపులు వాసిలీని బలాత్కరించి ఇలా చెప్పించాయి:

"యాకోవ్! ఇంక పడుకో నాయనా! టీ తయారయ్యేలోపుగా ఓచిన్న కునుకు తీసెయ్; మేం లేపుతాంలే."

"అలాగే" అన్నాడు యాకోవ్. అంటూనే గోనెసంచుల కట్టమీద నడుం వాల్చాడు. "కాని-మీరిద్దరూ ఎక్కడికీ ఉడాయిస్తున్నారు? హా-హా-హా"

ఆనవ్వు వాసిలీని గుండెల్లో చేయిపెట్టి కలచింది. ఛర్రుమని గుడిసె విడిచి చరచరా పైకి వచ్చేశాడు. కాని, మాల్వా పెదవుల్ని ముడిపెట్టి, కనుబొమ్మల్ని పైకెత్తి యాకోవ్ ప్రశ్నకు జవాబు చెప్పింది:

"నీకేం? నువ్వెవడవని? కుర్రకుంకవి; నీకెలా తెలుస్తుంది పెద్దవాళ్ల విషయాలు?"

"నేనెవణ్ణా! సరేలే అలాగే; -గు... చూపిస్తాను నేనెవణ్ణో. మహా విర్రవీగుతున్నావ్ లే, ఏదో గొప్పఅందగత్తెనని!" యాకోవ్ కు ఒళ్లుమండి గట్టిగా [illegible] గుడిసెవదలి చక్కాబోయింది.

వాసిలీ ఎందుకో బాధపడుతున్నాడని సులువుగా మాల్వా గ్రహించింది.

"ఎందుకిలా బాధపడతావ్? ఇంతకాలానికి నీకొడుకును మళ్ళీచూసుకొన్నాననే సంతోషమేలేదేం?" మాల్వా చాలా గమ్మత్తుగా నవ్వింది.

"వెధవ! నవ్వుతున్నాడు నన్నుచూసి...నీమూలంగానే" వాసిలీ గొణుక్కున్నాడు.

"ఓ నామూలాన్నా?" మాల్వా ఆశ్చర్యాన్ని నటించింది. ఆమె కంఠంలో హేళన ధ్వనించింది వాసిలీకి.

"ఎందుకలా నవ్వుతావ్? ఏమిటి నీఅభిప్రాయం?" వాసిలీ కోపంతో అడిగాడు.

"ఇంత ముసలితనంలో ఇంత మహా పాపానికి ఒడిగట్టినందుకు, నిన్ను చూస్తే నాకు జాలేస్తోంది...సరే, అయితే నన్నేం చెయ్యమంటావో చెప్పు! ఇంక నుంచి ఇక్కడికే రావొద్దంటావా? సరే. అయితే ఇంకరానులే."

"నీకేమన్నా మతిగాని పోయిందా?" కోపంతో ఛర్రుమన్నాడు వాసిలీ. "మీరంతా ఒకేరకం సజ్జు! వాడు నవ్వుతున్నాడు; నువ్వూ నవ్వుతున్నావు...మీ ఇద్దరికంటే నాకొప్పు లెవరున్నారో చెప్పు! ఎందుకు నవ్వుతున్నారో చెప్పండి! దొంగ పీనిగలాని!" అంటూనే మాల్వాని తప్పించుకు వత్తిగిల్లి పశానంగా ఊరుకొన్నాడు.

తన మోకాళ్ళని చేతుల్తో పెనవేసుకు కూర్చొని, తనశరీరాన్ని ఊపుతూ, తన పచ్చని కళ్ళెత్తి. నవ్వుతూ మెరుస్తూన్న సముద్రాన్ని చూస్తూ, చిన్నగా నవ్వింది మాల్వా. సగర్వంగా నవ్వింది. ఆత్మ విశ్వాసం ఉన్న ఆడవాళ్ళ విజయోత్సాహం అట్లాంటి నవ్వుల్లోనే ప్రతిబింబిస్తుంది.

దూరంగా సముద్ర జలాలమీద ఒక పడవ జాలువారుతోంది. పెద్ద భయంకరమైన గ్రద్ద తన రెక్కల్ని చాచుకొని ఈదుతూన్నట్లుంది. అనంతమైన నీల రాగంలో సముద్రాకాశాలు రెండూ విలీనమయ్యే చోటుకేసి పయనిస్తోంది పడవ.